మనం
వరంగల్
ఉమ్మడి జిల్లా అనుబంధం
సోమవారం, ఆగస్టు 21 2023 పేజీలు



## వరంగల్ మహా నగరానికి
# చేయూతనందించిన కేటీఆర్

- తక్షణ సహాయం కింద 250 కోట్లు
- వరద బాధితులకు అండగా ఉందాం
- ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్
- కేసీఆర్, కేటీఆర్ ల చిత్రపటానికి పాలాభిషేకం



**వరంగల్, ఆగస్టు 20, మనం ప్రతినిధి :** హనుమకొండలోని కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ ఆదివారం మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో అకాల వర్షాల కారణంగా వాతావరణ మార్పుల కారణంగా వరంగల్ పట్టణంలో వరదల ఉధృతికి ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు. 2020 సంవత్సరంలో పెద్ద ఎత్తున వర్షం నమోదు కాగా నగరంలో లోతట్టు ప్రాంతాలు, ఆ ప్రాంతాల్లో ఉన్నటువంటి రోడ్లు, డ్రైనేజీలు, నాళాలు, తెగిపోయాయని అన్నారు. అప్పుడు నగరాన్ని సందర్శించిన మంత్రి కేటీఆర్ తక్షణ సాయం కింద 20 కోట్లు తర్వాత 100 కోట్లు కేటాయించి నగర అభివృద్ధికి తోడ్పడ్డారని ఈ సందర్భంగా తెలిపారు. సంవత్సరంలో కురిసేటువంటి వర్షాపాతం ఒకే రోజున 275 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయిందని, సమ్మయ్య నగర్, రామ్ నగర్, జవహర్ నగర్ వంటి కాలనీలు నీట మునిగాయని తెలిపారు. వరద ఉధృతికి లోతట్టు ప్రాంతాలు సైతం తీవ్ర ఇబ్బందులకు గురైన విషయాన్నితెలుపుతూ స్థానికంగా ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులు మున్సిపల్ శాఖ అధికారులు ఫైర్ అధికారులు పోలీసు డిపార్ట్మెంట్ రెవిన్యూ డిపార్ట్మెంట్ నిరంతరం పర్యవేక్షించారని వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వరదల ఉధృతిని ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సమీక్షించారని అన్నారు. భారీ వర్షాల కారణంగా వరంగల్ నగరంలో ముంపుకు గురైనటువంటి ప్రాంతాలను పరిశీలించిన పిదప క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి 1000 కోట్ల వరకు ఎస్టిమేషన్స్ పంపించగా తక్షణ సహాయం కింద నాలాల మరమ్మతులు, రోడ్డు డ్రైనేజీ మరమ్మతుల కింద 250 కోట్లు ఇతర పునర్నిర్మాణ పనులు చేపట్టాలని కేటాయించిన మంత్రి కేటీఆర్ కు మున్సిపల్ కార్పొరేషన్ తరపున, వరంగల్ నగర ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. జరిగిన నష్టానికి కేటీఆర్ దృష్టికి తీసుకు వెళ్లినప్పుడు ఈ తక్షణ సాయం అందించారని అన్నారు. కొన్ని రాజకీయ -మిగతా 2లో

## మైనార్టీల అభ్యున్నతికి
# సర్కారు పెద్దపీట

- ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి
- మైనారిటీల్లోని చేతి వృత్తిదారులకు రూ. లక్ష ఆర్థిక సాయం చెక్కులు పంపిణీ





**వరంగల్, ఆగస్టు 20, మనం ప్రతినిధి :** మైనార్టీల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ లోని వారి నివాసంలో మైనారిటీలో ని కులవృత్తిదారులైన నియోజకవర్గంలోని 13 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సర్కారు సబ్బండ వర్ణాలకు అండగా ఉంటున్నదని, పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేస్తున్నదని పేర్కొన్నారు. తొమ్మిదేండ్ల కాలంలో మైనార్టీల సంక్షేమం కోసం రూ 15 వేల కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ సర్కారు బడ్జెట్లో 2,200 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నదని తెలిపారు. మైనార్టీలంతా బిఆర్ఎస్ కు, సీఎం కేసీఆర్ కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు. కాగా, రాష్ట్ర వ్యాప్తంగా తొలివిడతలో మొత్తంగా 10 వేల మంది మైనార్టీలకు రూ లక్ష సాయాన్ని అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి
# కాంగ్రెస్‌కి చెందిన 20 కుటుంబాలు

- గులాబీ కండువాను కప్పి బిఆర్ఎస్ కుటుంబంలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, ఆగస్టు 20, మనం న్యూస్ :** బిఆర్ఎస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఎంతోమంది గులాబీ దళంలో చేరడం రివాజుగా మారింది. కేసిఆర్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యం అనేది నానుడిగా మారింది. అందుకే అభివృద్ధి కావాలంటే బిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అవుతుందని జనం బలంగా నమ్ముతున్నారు. ఈ నమ్మకంతోనే నేడు నర్సంపేట మండలం కమ్మపల్లి గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన మిట్టగడపల యాదగిరి, పెద్ద రవీందర్, చిన్న రవి, సమ్మయ్య, చిన్న బాబు, సాంబయ్య, క్రాంతి కుమార్, దేవదానం, రాజు, పెద్దబాబు, దక్క సదయ్య, రొంటాల సాంబయ్య, కొమ్ముక బాబు, తప్పట్ల రమేష్, మోజెస్, మోతె రంజిత్, చిలువేరు -మిగతా 2లో

## ఆర్యవైశ్య మిత్ర బృందం, వాసవీ క్లబ్ భవనానికి
# 500 గజాలు, 25 లక్షలు అందిస్తా

- అందరిని కాపాడుకునే జిమ్మేదారి నాది
- వైశ్యులందరు గొప్పగా సేవ కార్యక్రమాలు నిర్వహిస్తారు
- కరోనా, వరదల్లో వైశ్యులు గొప్పగా సేవ చేశారు
- ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



**వరంగల్, ఆగస్టు 20, మనం ప్రతినిధి :** ఆర్యవైశ్య మిత్రబృందం ఉమ్మడి వరంగల్ జిల్లా నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవానికి వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా ఆదివారం హాజరైనారు. ఈ సందర్భంగా పోస్టాపిసు సమీపంలో రాధాకృష్ణ గార్డెన్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సమక్షంలో ఆర్యవైశ్య మిత్రబృందం ఉమ్మడి జిల్లా -మిగతా 2లో

# రేపు పోలీస్ గ్రీవెన్స్ రద్దు



**వరంగల్, ఆగస్టు 20, మనం న్యూస్ :** రేపటి రోజు సోమవారం నాడు వరంగల్ పోలీస్ కమీషనరేట్ కార్యాల యం లో జరగాల్సిన పోలీస్ గ్రీవెన్స్ ను అనివార్య కారణాలతో రద్దు చేస్తున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవి రంగనాథ్ ప్రకటించారు. కావున ఫిర్యా దుదారులు ఎవరుతమ ఫిర్యాదులను అందజేసేందుకు పోలీస్ కమిషనరేట్ కార్యాలయంకు రావద్దని పోలీస్ కమి షనర్ ప్రకటనలో తెలియజేశారు.

## పోయిన చీరల బ్యాగును అప్పగించిన కమండ్ కంట్రోల్ పోలీసులు



**వరంగల్, ఆగస్టు 20, మనం న్యూస్ :** 18/ 8/ 2023 రోజు మధ్యాహ్నం 2:45 గంటలకు హనుమకొండ జవహర్ కాలనీకి చెందిన మాలోతు వినోద సౌత్ ఇండియా షాపింగ్ మాల్ హనుమకొండ యందు 30 వేల రూపాయల విలువ గల చీరలను కొనుగోలు చేసి, ఆటో ఎక్కి జవహర్ కాలనీ క్రాస్ రోడ్ వద్ద ఆ చీరల బ్యాగును మర్చిపోయి దిగి ఇంటికి వెళ్ళిపోయింది. ఈరోజు తేదీ 20/08/2023 రోజు ఉదయం 10 గంటలకు కమాండ్ కంట్రోల్ పోలీసులను సంప్రదించగా వెంటనే స్పందించిన కమాండ్ కంట్రోల్ పోలీసులు ఒక గంట వ్యవధిలోనే ఎస్సై శ్రావణి, సిబ్బంది ప్రభాకర్ ఏఎస్ఐ, హెడ్ కానిస్టేబుల్ బిక్షపతి, రవీందర్, శ్రీనివాస్, వెంకటరమణ, రామ్మోహన్, అంజాద్ ఖాన్ నరేష్, రాము, కృష్ణ ప్రస్తుతము ఉన్న కొత్త టెక్నాలజీ సహాయంతో సీసీ కెమెరాల ద్వారా, ఆ ఆటోను వెతికి పట్టుకొని, 30 వేల రూపాయల విలువగల ఆ చీరల బ్యాగును సదరు మహిళకు అప్పగించినారు.

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన గౌడ నాయకులు



**కాజీపేట, ఆగస్టు 19, మనం న్యూస్ :** కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గొడిశాల రవీందర్ గౌడ్ ను గౌడ సంఘం నాయకులు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఆర్టిఏ కమిటీ మెంబర్ కాటాపూర్ రాజు గౌడ్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బొలికొండ యాదగిరి గౌడ్, తాళ్లపల్లి శ్యామ్ గౌడ్ తదితరులు కలిశారు.

## బిఆర్ఎస్ పార్టీలోకి

**మొదటి పేజీ తరువాయి....** రాంబాబులతో పాటు 20 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. నూతనంగా పార్టీలోకి చేరిన వారికి గౌరవ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి, గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించడం జరిగింది.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ ముఖ్య నాయకులు, యూత్ నాయకులు, క్లస్టర్ భాద్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆర్యవైశ్య మిత్ర బృందం, వాసవి క్లబ్ భవనానికి

# 500 గజాలు, 25 లక్షలు అందిస్తా





**మొదటి పేజీ తరువాయి....** అధ్యక్షులుగా దుబ్బ శ్రీనివాస్, కార్యదర్శి గార్లపాటి నాగేంద్ర బాబు, కోశాధికారి దొడ్డ మోహన్ రావు, 250 మంది కార్యవర్గ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా ప్రమాణస్వీకారం చేసిన కార్యవర్గానికి ఎమ్మెల్యే నన్నపునేని శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ కరోనా వరదలు ఆర్య వైశ్య బృందం ముందుడి సేవ కార్యక్రమాలు చేసింది, మానవ సేవే మాధవ సేవ అని పని చేసే వాళ్ళు వైశ్యులు, తెలంగాణ సర్కారు వైశ్యులకు ప్రాధాన్యత కల్పించి పదవులు ఇచ్చింది తాను తూర్పు నియోజకవర్గంలో కార్పొరేటర్ గా అవకాశం కల్పించడం జరిగింది సికేఎం కలశాల ప్రభుత్వ పరం చేయడం జరిగింది

ఆర్య వైశ్య మిత్ర బృందం ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది భవిష్యత్ లో మరింత గొప్పగా నిర్వహించాలని కోరుకుంటున్న, 77 సంవత్సరాల భారత స్వాతంత్ర్య లో కేవలం 10 సంవత్సరాలు కేసీఆర్ పాలించారు కేసీఆర్ పాలనలో తెలంగాణ కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరిగింది, గతపాలకులు అజంజాహి మీల్స్ అమ్ముకున్నారు, దేశాయిపేటలో తోళ్ల పరిశ్రమ అంతరించి పోతుంటే చోద్యం చూసారు కానీ కేసీఆర్ పెద్ద మనసుతో మన తలాపున సంగెం మండలంలో మెగా టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి ఇప్పటికి మూడు కంపెనీలు ఏర్పాటు చేసుకోవడం జరిగింది, తెలంగాణ కోసం కోట్లాడిన తనకు ముఖ్యమంత్రి ఆశీర్వాదంతో ఎమ్మెల్యే అయ్యాను. తూర్పు నియోజకవర్గాన్ని జిల్లా కేంద్రం, కలెక్టరేట్ ఏర్పాటు చేసుకున్నాం, పేదల మధ్య కలెక్టరేట్, జిల్లా కేంద్రం ఏర్పాటు తరవాత భూముల వీలువ అమాంతం పెరిగింది. మన నియోజకవరగంలో అభివృద్ధి చేసుకొని కంపెనీనిలు తీసుకొచ్చి ఉద్యోగ కల్పన చేయాలనే దృఢ సంకల్పంతో తాను పని చేస్తున్నానన్నారు. 1250 కోట్లతో మల్టీ సూపర్ స్పెషాలిటీ, నూతన బస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నాం, మాటలు కోటలు దాటినం. అన్ని వర్గాలను ముందుకు తీసుకొని పోయే ప్రణాళికతో ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ నాయకత్వంలో పని చేస్తున్నాం, వైశ్యులు గొప్పగా ఎదగాలి. తెలంగాణ ఏర్పాటు అయ్యాక తాను ఎమ్మెల్యే అయ్యాక నియోజకవరగంలో రోడ్లు అన్ని బ్రహ్మాండంగా మార్చాము అంతర్గత సిసి రోడ్లు పూర్తి దిశగా సాగుతున్నాం.

200 కోట్లతో భద్రకాళి బండ్ అభివృద్ధి చేస్తున్నాం, ఒక్కసారి అవకాశం కల్పిస్తే ప్రజల అభ్యున్నతికి కృషి చేస్తున్నా వచ్చే ఏడాది కంపెనీలు తెచ్చి ఈ నియోజకవర్గ బిడ్డలకు ఉపాది కల్పిస్తాం వైశ్య కార్పొరేషన్ విషయంలో ప్రభుత్వం దృష్టి సారిస్తున్నది దేశాయిపేటలో ఆర్యవైశ్య మిత్ర బృందం, వాసవి క్లబ్ కు సంయుక్తంగా 500 గజాలు, 25 లక్షల రూపాయలు కేటాయిస్తానని హామీ ఇచ్చారు

వరంగల్ ఎమ్మెల్యే మాట ఇస్తే అది శాసనమేనన్నారు. నిరుపేద వైశ్యులకు గృహలక్ష్మి, డబల్ బెడ్ రూమ్ లో ప్రాధాన్యత కల్పిస్తా..

ఈ నియోజకవర్గం గొప్పగా అభివృద్ధి చెంది వెలుగులు వెలగడానికి కేసీఆర్ నాయకత్వంలో, కేటిఆర్ మార్గనిర్దేశంలో ముందుకు పోతున్నాం. ఈ సమావేశానికి వచ్చిన ప్రతి ఒక్కరు వరంగల్ తూర్పు అభివృద్ధి పై చర్చ పెట్టాలి అందరికి కడుపులో పెట్టుకొని కాపాడుకునే జిమ్మేదారి నాది, ప్రజలకు అన్నమాట నిలబెట్టుకున్నప్పుడే ప్రజానాయకుడు అవుతాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ గందే కల్పన నవీన్, పోకల చందర్, ఆర్టీఏ మెంబర్ గోరంట్ల మనోహర్, బిఆర్ఎస్ నాయకులు దాచపల్లె సీతారాం ముఖ్య నాయకులు హాజరయ్యారు

# వరంగల్ మహా నగరానికి ....

**మొదటి పేజీ తరువాయి....** పార్టీలు రాజకీయం చేయడం బాధాకరమని, వరదల సమయంలో మాట సహాయం ఓదార్పు చేయాల్సినటువంటి నాయకులు లేనిపోని అపోహలు సృష్టించడానికి, ప్రజలను భయాందోళనకు గురిచేయడానికి సోషల్ మీడియా వేదికగా అనేక పోస్టులు పెట్టడాన్ని ఈ సందర్భంగా ఖండించారు. భద్రకాళి బండి పైన ఉన్న కట్ట తెగిపోయి నీరు రావడానికి కూడా రాద్ధాంతం చేసి అసభ్య ఆరోపణలు ప్రచారాలు చేశారని దాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. 60 -70 ఏళ్ల క్రితం నాయకుల అశ్రద్ధ కారణంగా, నాళాలు ఆక్రమించుకొని, రోడ్లు ఆక్రమించుకొని వాటిలో నిర్మాణం చేపట్టడంజరిగింద న్నారు. కొంత సమయం తీసుకున్నప్ప టికీ నాళాలను పూర్తిగా తొలగించే దిశగా అధికారులకు ప్రభుత్వం నుండి ఆదేశాలు ఉన్నాయని అన్నారు. 24 గంటలు ప్రజలకు అండగా బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు పనిచేస్తున్నారని, కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రచార కార్యక్రమంగా పెట్టుకుని ప్రజలను ఆందోళనకు గురి చేశారని అన్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అనేక ముంపు ప్రాంతాలను సంద ర్శించి ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని కనీసం ఆర్థికంగా కేంద్రం నుంచి సహాయ సహకారాలు అందించలేనటు వంటి దుస్థితిలో ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ రాష్ట్రంలో లేదు కేంద్రంలో లేదు ఇక్కడ రాదు అక్కడ రాదు అని ఈ సందర్భంగా తెలిపారు. జరిగిన ఈ నష్టం వరద బాధితులకు సహాయాన్ని అందించేది పోయి నగరాభివృద్ధికి సహాయపడేది పోయి ఇక్కడ ఉన్నటువంటి స్థానిక నాయకులు సైతం కేంద్రం నుండి ఏం నిధులు తెచ్చి నగరాభివృద్ధికి కృషి చేస్తారో తెలపాలని డిమాండ్ చేశారు. ప్రజలకు ఉపయోగపడే సూచనలు చేయాలి ప్రజలకు అండగా ఉండాలి గాని ప్రజల్లో భయాందోళనలు కలిగించే విధంగా పోస్టులు పెట్టి ఆందోళనకు గురి చేయడం బాధాకరమని అన్నారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం ప్లాస్టిక్ కవర్లను నిషేధించాలని, ప్లాస్టిక్ నిషేధంతో రాబోయే తరాలకు బాసటగా నిలవాలని అన్నారు. తక్షణ అభివృద్ధి కింద చేపట్టవలసినటువంటి పునర్నిర్మాణ పనులకు టెండర్స్ అయ్యాయని అధికారులను కూడా ఆదేశించడం జరిగిందని తెలిపారు. వరంగల్ తూర్పు శాసనసభ్యులు నన్నపనేని నరేందర్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం బిజెపి నాయకులు అవగాహన లేని మాటలు మాట్లాడుతు న్నారని వారిపై మండిపడ్డారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కేటీఆర్ ఎంతగానో కృషి చేస్తున్నాడని ప్రధాన నగరంగా ఉన్నటువంటి వరంగల్ నగరానికి అన్ని రకాల అభివృద్ధి కోసం ఎన్నో నిధులను ప్రభుత్వం ఇస్తుందని తెలిపారు. కాకతీయ రాజులు గొలుసుకట్టు చెరువులను నిర్మించారని వర్షం కారణంగా ఒక్కో చెరువు నిండిన తర్వాత మరొక చెరువులోకి నీటి పారుదల ఉంటుందని, అతిగా వర్షపాతం నమోదైన కారణంగా ఈ చెరువులు నిండి నీరు బయటకు రావడం జరిగిందని తెలిపారు. దానికోసం వరంగల్ మహా నగర పాలక సంస్థ మేయర్గా పనిచేసినప్పుడు కూడా నాలుగు విభాగాలతో చర్చించి ఒక ప్రణాళికను చేశామని తెలిపారు. కూడా, మున్సిపల్, ఆర్ అండ్ బి, నీటిపారుదల శాఖ వారితో నగరానికి కావలసినటువంటి ప్రణాళికను రచించి నగరానికి దశ దిశ నిర్దేశం చేయడం జరిగిందని చెప్పారు. బిజెపి నాయకులు ఆగమాగం హడావిడి చేస్తున్నారే తప్ప, ఒక్కరికి కూడా న్యాయం చేయలేదని కేంద్రం నుండి నిధులు తేలేదని తెలిపారు. ప్రణాళిక బద్ధంగా నిర్మాణాలు చేపడితే వర్షం నీరు నిలవకుండా ఉంటుందని అన్నారు. అనంతరం కెసిఆర్ కేటీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సుందర్ రాజు యాదవ్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్లు అశోక్ యాదవ్, రంజిత్ రావు, నాయకులు శివశంకర్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## 21 నుండి స్టేషన్ఘన్పూర్ బస్టాండ్‌లో బస్సు పాసుల సేవలు

### -కౌంటర్ ప్రారంభిస్తున్న డిపో మేనేజర్ వి.వెంకటేశం



**స్టేషన్ ఘన్పూర్, ఆగస్టు 20, మనం న్యూస్ :** స్టేషన్ఘన్పూర్ బస్టాండ్ లో ఆర్టీసీ బస్సు పాసులను ఆగస్టు 21 నుండి పున ప్రారంభ చేస్తున్నట్లు ఆర్టిసి డిపో మేనేజర్ వి వెంకటేశం తెలిపారు. స్టేషన్ఘన్పూర్ మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గతంలో ఆర్టిసి బస్సులను విద్యార్థులు జర్నలిస్టులు వికలాంగులు వయోవృద్ధులు స్వతంత్ర సమరయోధులు ప్రతిరోజు జనగామ నుండి హనుమకొండకు హైదరాబాదుకు ఇతర ప్రాంతాలకు వెళ్లేవారు ఇక్కడే బస్సులు తీసుకునేవారనికొన్ని కారణాల వల్ల అట్టి బస్సు పాసులను హనుమకొండలో ఇచ్చేవారామని తెలిపారు. ఇప్పుడు మళ్లీ స్టేషన్ఘన్పూర్ లో పున ప్రారంభం చేస్తున్నట్టు వారు తెలిపారు అదే విధంగా ఘనపూరు కళాశాలలో డిగ్రీ కళాశాల జూనియర్ కళాశాల విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ రఘువీర్ ఎస్సార్ రెడ్డి లకావత చిరంజీవి బోసు ఐలయ్య. కొలిపాక రవి తోపాటు పలువురు పాల్గొన్నారు.

## మున్సిపల్ డిప్యూటీ కమిషనర్‌ను కలిసిన గౌడ నాయకులు



**కాజీపేట, ఆగస్టు 19, మనం న్యూస్ :** కాజీపేట మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన గొడిశాల రవీందర్ గౌడ్ ను గౌడ సంఘం నాయకులు కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్దార్ సర్వాయి పాపన్న ట్రస్ట్ చైర్మన్ తాళ్లపల్లి రామస్వామి గౌడ్, కల్లుగీత కార్మిక సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు గౌని సాంబయ్య గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర శ్రీనివాస్ గౌడ్, సీనియర్ టిఆర్ఎస్ నాయకులు ఆర్టిఏ కమిటీ మెంబర్ కాటాపూర్ రాజు గౌడ్, క్లాస్ వన్ కాంట్రాక్టర్ బొలికొండ యాదగిరి గౌడ్, తాళ్లపల్లి శ్యామ్ గౌడ్ తదితరులు కలిశారు.

## అయ్యో ! చిన్న వయసులోనే పెద్ద కష్టం

### -దాతల సహాయం కోసం ఎదురుచూపులు



**కాటారం, ఆగస్టు 20, మనం న్యూస్ :** కాటారం మండలంలోని గుమ్మల్లపల్లి గ్రామానికి చెందిన కొలుగురి తిరుపతి (20) అనే వ్యక్తి గత కొన్ని రోజులుగా క్యాన్సర్ తో బాధపడుతున్నారు. వైద్యం చేయించడానికి తల్లిదండ్రులు వారికున్న ఎకరం భూమిని అమ్ముకున్నారు. మళ్లీ వైద్యానికై ఇబ్బంది పడుతుండడంతో దాతలు సహాయం చేసి ఆదుకోవాలని తిరుపతి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు అందించిన హనుమకొండ రెడ్ క్రాస్







**హనుమకొండ టౌన్, ఆగస్టు 20, మనం న్యూస్ :** ఇటీవల భారీ వర్షాలకు జలమయమైన జవహర్ నగర్ కాలనీ లోని వరద బాధితులను ఆదివారం రోజున హనుమకొండ రెడ్ క్రాస్ పాలకవర్గం సందర్శించి బాధితులను పరామర్శించి రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో 250 కి పైగా బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను అందించడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ ఇటీవల భారీ వర్షాలకు జలమయమైన జవహార్ నగర్ కాలనీ ప్రాంతాన్ని రాష్ట్ర గవర్నర్ తమిలి సై సౌందర రాజన్ వెంటనే సందర్శించి బాధితులకు రెడ్ క్రాస్ పక్షాన నిత్యవసర సరుకులు, హెల్త్ హైజిన్ కిట్స్ అందించడం జరిగింది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సొసైటీచైర్మన్ పి విజయచందర్ రెడ్డి, కోశాధికారి బి పాపిరెడ్డి, రాష్ట్ర పాలక వర్గ సభ్యులు ఈవి శ్రీనివాసరావు జిల్లా పాలకవర్గ సభ్యులు పుల్లూరు వేణుగోపాల్, పోట్లపల్లి శ్రీనివాసరావు, టీఎన్‌జీఓస్ యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, కార్యదర్శి బైరీ సోమయ్య, కోశాధికారి పనికెల రాజేష్, టీఎన్‌జీఓస్ నాయకులు శని గరపు శ్యాంసుందర్, రాజీవ్, విజయ్, శివ జవహర్ నగర్ కాలనీ బాధ్యులు తమ్మల శోభ రాణి, సునీల్, పులి రాజేష్, రణధీర్, ప్రతాప్, సత్తయ్య, రెడ్ క్రాస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో

## పోటి పడే విధంగా పునాదులు వేసింది రాజీవ్ గాంధీ



**హనుమకొండ, ఆగస్టు 20, మనం ప్రతినిధి :** భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్ర పటానికి ఎంజిఎం కూడలి వద్ద ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి టైలర్ స్ట్రీట్లో ఉన్న రాజీవ్ గాంధీ విగ్రహానికి హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షులు నాయిని రాజేందర్ రెడ్డి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పిన్న వయస్కుడిగా ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టి సమర్థవంతంగా సుస్థిర పాలన అందించిన రాజకీయ నాయకుడిగా రాజీవ్ గాంధీ చరిత్రకెక్కారు. భారత దేశంలో ఐటి రంగానికి పునాదులు వేసిన దూరదర్శి రాజీవ్ గాంధీ సాంకేతిక విప్లవం ద్వారా భారత దేశాన్ని ప్రపంచ దేశాలతో పోటి పడే విధంగా పునాదులు వేసింది రాజీవ్ గాంధీ భారతదేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థలో సంస్కరణలు ఆద్యులు రాజీవ్ గాంధీ. రాజీవ్ గాంధీ అధికారంలో ఉన్న సమయంలో, ప్రభుత్వ రంగ టెలికాం కంపెనీలు ఎంటిఎన్ఎల్, విఎస్ఎన్ఎల్ అభివృద్ధి చేయబడ్డాయి. యువతకు 18 సంవత్సరాలకే ఓటు హక్కు కల్పించింది రాజీవ్ గాంధీ, ప్రపంచంలో ఎక్కడో పుట్టిన కంప్యూటర్ రంగాన్ని మన దేశానికి పరిచయం చేసి ఎంతో మంది విద్యార్థులు సాంకేతిక విద్యను నేర్చుకులనేలా చేసింది రాజీవ్ గాంధీ గ్రామాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని, ఐటీ రంగంలో నేడు ఇండియా అగ్రగామిగా ఉందంటే అది రాజీవ్ గాంధీ కృషి ఫలితమే అన్నారు. రాజీవ్ సంస్కరణ ఫలితాలు మనం ఇప్పుడు అనుభవిస్తున్నాం. అభివృద్దికోసం ఆఖరు రక్తపు బొట్టు వరకు దేశం కోసం ప్రాణాలు అర్పించారు. రాజీవ్ గాంధీ ఆశయాలకోసం పార్టీ అభివృద్ధి కోసం పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ బాధ్యులు నమిండ్ల శ్రీనివాస్, పిసిసి మాజీ సబ్యులు ఈవి శ్రీనివాస్ రావు, జిల్లా మైనారిటీ సెల్ చైర్మన్ మిర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఒబిసి డిపార్టుమెంటు చైర్మన్ బొమ్మతి విక్రం, జిల్లా ఐఎన్‌టియుసి అధ్యక్షుడు కూర వెంకట్, జిల్లా ఏఐయుడబ్ల్యుసి జిల్లా అధ్యక్షురాలు గుంటి స్వప్న, ఎంవి సమత, జిల్లా ఎన్ఎస్‌యుఐ అద్యక్షుడు పల్లకొండ సతీష్, టిపిసిసి ఒబిసి డిపార్టుమెంటు కన్వినర్ పులిరాజు సీనియర్ నాయకులు తౌటం రవీందర్, మహమ్మద్ అంకుష్, నల్ల సత్యనారాయణ, బండారి జనార్ధన్ గౌడ్, బొంత సారంగం, ఇప్ప శ్రీకాంత్, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షుడు బంక సంపత్ యాదవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్ రెడ్డి డివిజన్ అద్యక్షులు మహమ్మద్ జాఫర్, కొండా నాగరాజు, సయ్యద్ అఫ్సర్, గన్నారపు సంగీత్, నాయకులు కే సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ముప్పిడి శ్రవణ్ కుమార్, సంగాల ప్రశాంత్ కుమార్, మహమ్మద్ అబ్దుల్ బాకి, మహమ్మద్ నదీం, సాజిద్, సాయిరాం యాదవ్, పి అనిత, దినేష్, అలేగ్జాందర్ తదితరులు పాల్గొన్నారు.

## మైనార్టీల అభ్యున్నతికి సర్కారు పెద్దపీట



**పరకాల, ఆగస్టు 20, మనం న్యూస్ :** మైనారిటీల్లోని చేతివృత్తిదారులకు రూ లక్ష ఆర్థిక సాయం చెక్కులను పంపిణీ మైనార్టీల అభ్యున్నతికి బిఆర్ఎస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు ఆదివారం హనుమకొండ లోని వారి నివాసంలో మైనారిటీలోని కులవృత్తిదారులైన నియోజకవర్గంలోని 13 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ సర్కారు సబ్బండ వర్ణాలకు అండగా ఉంటున్నదని పేదరిక నిర్మూలనకు ఎనలేని కృషి చేస్తున్నదని పేర్కొన్నారు తొమ్మిదేండ్ల కాలంలో మైనార్టీల సంక్షేమం కోసం రూ 15 వేల కోట్లు ఖర్చు చేసినట్టు వివరించారు. 2023-24 ఆర్థిక సంవత్సరానికి తెలంగాణ సర్కారు బడ్జెట్‌లో 2,200 కోట్ల నిధులు ఖర్చు చేస్తున్నదని తెలిపారు. మైనార్టీలంతా బీఆర్ఎస్‌కు సీఎం కేసీఆర్‌కు అండగా నిలువాలని పిలుపునిచ్చారు రాష్ట్రవ్యాప్తంగా తొలివిడతలో మొత్తంగా 10 వేల మంది మైనార్టీలకు రూ.లక్ష సాయాన్ని అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వర్షానికి కూలిన పూరిల్లు



**వాజేడు, ఆగస్టు 19, మనం న్యూస్ :** ములుగు జిల్లా వాజేడు మండలంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చింతూరు గ్రామానికి చెందిన టేకుల పోషక్క(70) అనే నిరుపేద వృద్ధురాలు పూరిల్లు శనివారం ఈదురుగాలులతో కూడిన వర్షానికి కూలిపోయింది. దీంతో ఇంట్లోని వస్తువులు దుస్తులు అన్ని తడిసి ముద్దయ్యాయి. ఆ సమయంలో ఇంట్లోని ఆ వృద్ధురాలు లేనందున పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం పరంగా నిరుపేద వృద్ధురాలుకు సహాయం అందించాలని గ్రామస్తులు కోరారు. కూలిన ఇంటి వివరాలను చింతూరు సర్పంచ్ తెల్లం బుల్లేశ్వరరావుకు సమాచారం ఇచ్చినట్లు వృద్ధురాలు పోషక్క తెలిపారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పోషక్క కు కొత్త ఇల్లు మంజూరు చేయాలని చింతూరు గ్రామస్తులు కోరుతున్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం

### -సర్పంచ్ కమలాకర్ రెడ్డి



**నర్మెట్ట, ఆగస్టు 20, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన ప్రజాపురం లక్ష్మి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న నర్మెట సర్పంచ్ కమలాకర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియపరచి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. ఎల్లవేళలా మీ కుటుంబానికి అండగా ఉంటానని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సతీమణి గీత రెడ్డి, వార్డు సభ్యులు పొన్నం బాలకృష్ణ, ముక్కెర మహేందర్, కనకయ్య, అంజయ్య, శీను, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరూరి





**భీమారం, ఆగస్టు 20, మనం న్యూస్ :** భీమారం శుభం గార్డెన్స్ లో జరిగిన గోపాలపుర్ గ్రామానికి చెందిన ఆంగోతు సోము నాయక్ కూతురు సాహితీ-నగేష్ వివాహానికి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే లిఅరూరి రమేష్ హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సునీల్, డివిజన్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..


# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న స్టోన్ క్రషర్లను వెంటనే సీజ్ చేయాలి

### శనిగరపు రాజు బీఎస్పీ జిల్లా అధ్యక్షులు




**ఆత్మకూరు, ఆగస్టు 20, మనం న్యూస్ :** హన్మకొండ జిల్లా ఆత్మకూరు మండలం కొత్తగట్టు మల్కపేట గ్రామంలోని శ్రీనివాస స్టోన్ క్రషర్ బండలు బ్లాస్ట్ చేస్తుంటే ఛత్తీస్ ఘడ్ కు చెందిన లక్ష్మణ్ అనే గిరిజనుడు చనిపోతే వారి కుటుంబ సభ్యులు లేకుండానే ఎంజిఎం లో పోస్ట్ మార్టం నిర్వహించి కుటుంబ సభ్యులు లేకుండానే అంబులెన్స్ మాట్లాడి పంపి వేయడం జరిగింది. ఈ సంఘటనను చూసిన జిల్లా అధ్యక్షులు శనిగరపు రాజు అడ్డగించి మాట్లాడుతూ కొత్తగట్టు ప్రజలు ఎంత చెప్పినా పట్టించుకోకుండా స్టోన్ క్రషర్ లు పరిమితి కి మించి బాంబులు పెట్టడం ద్వారా ఇండ్ల పునాదులు కదులుతున్నా పట్టించుకోకుండా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న స్టోన్ క్రషర్ లను వెంటనే సీజ్ చేయాలి లక్ష్మణ్ కుటుంబానికి క్రషర్ యాజమాన్యం 10 లక్షల పారితోషికం ఇచ్చి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. భూగర్భజల శాఖ, పర్యావరణ శాఖ వారు వెంటనే శ్రీనివాస స్టోన్ క్రషర్ లో ఎంక్వైరీ చేసి పర్మిషన్ లు లేకుండా నడుస్తున్న స్టోన్ క్రషర్ లను వెంటనే సీజ్ చేసి ప్రజల ప్రాణాలను పర్యావరణాన్ని కాపాడాలని శనిగరపు రాజు డిమాండ్ చేశారు

# మనం దిన పత్రిక ఫొటో గ్రాఫర్ నాగ ఫణి రాజుకు రాష్ట్రస్థాయి ఫొటోగ్రఫీ అవార్డు



**జనగామ, ఆగస్టు 20, మనం న్యూస్ :** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన మనం తెలుగు దిన పత్రిక ఫోటోగ్రాఫర్ నాగ ఫణి రాజు రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటో గ్రఫీ అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరచి ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదు రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మంత్రి కొప్పుల ఈశ్వర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, దేశపతి శ్రీనివాస్ తదితరుల సమక్షంలో ఈ అవార్డు అందుకున్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే అరూరి





**వరంగల్ రూరల్, ఆగస్టు 20, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 65 వ డివిజన్ దేవన్నపేట గ్రామానికి చెందిన సూరం రమణా రెడ్డి తేజస్వి కుమార్తె సాయి చందన రెడ్డి ఎంటిఆర్ గార్డెన్స్ చింతగట్టు క్యాంపు లో జరిగిన సారి ఫంక్షన్ కి బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.

## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 20, మనం న్యూస్ :** నల్లబెల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి కేక్ కట్ చేసినారు. వారు మాట్లాడుతూ కంప్యూటర్ పరిజ్ఞానాన్ని, గ్రామాలకు టెలిఫోన్ సౌకర్యన్ని, 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులకు ఓటు హక్కును కల్పించిన ఘనత రాజీవ్ గాంధీకే దక్కుతుందనీ అన్నారు. భారతదేశాన్ని ఆధునికంగా పునాదులు వేసి చివరి వరకు దేశానికి ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లబెల్లి మండల ప్రధాన కార్యదర్శి చర్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఇస్తారు శేఖర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు బావుసింగ్, బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి నల్లగొండ సుధాకర్, మండల కార్యదర్శి పెంతల కోమురెల్లి, బత్తిని మల్లయ్య, ఎన్ఎయుఎస్ఐ నాయకులు బేతి భరత్, లెంకాలపల్లి గ్రామపంచాయతీ మామిండ్ల పోషలు, కొమురయ్య, మామిళ్ల రాజు, గాదం శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ధాతృత్వాన్ని చాటుకున్న హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్



**టేకుమట్ల, ఆగస్టు 20, మనం న్యూస్ :** టేకుమట్ల మండలంలోని వెలిశాల గ్రామానికి చెందిన కుమారస్వామి అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా ఆయన కుటుంబ సభ్యులకు టేకుమట్ల హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్ 25 కిలోల బియ్యాన్ని అందించి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు ఆయన వెంట కానిస్టేబుల్ సుమన్ ఉన్నారు

# జహీరుద్దీన్‌కు జర్నలిస్టుల ఘన నివాళులు

**హనుమకొండ బాలసముద్రం, ఆగస్టు 20, మనం న్యూస్ :** ఇటీవల అకాల మృతి చెందిన సియాసత్ మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ కు జర్నలిస్టులు ఘన నివాళులు అర్పించారు. ఆదివారం హనుమకొండ బాలసముద్రం లోని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో టీయూడబ్ల్యూజే (ఐజేయు) హనుమకొండ జిల్లా శాఖ ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్ అధ్యక్షతన జహీరుద్దీన్ అలీఖాన్ సంస్మరణ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి సమన్వయ కర్తగా ఫజల్ ఉర్ రహమాన్ వాజిద్ వ్యవహరించగా జహీరుద్దీన్ చిత్ర పటానికి జహీరుద్దీన్ కుటుంబ సభ్యులు, ప్రెస్ క్లబ్, టీయూడబ్ల్యూజే నాయకులు



పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సియాసత్ న్యూస్ ఎడిటర్ అమెర్ అలీఖాన్ మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం కోసం జహీరుద్దీన్ నిరంతరం తపించేవారని అన్నారు. ఆయన మృతి సామాజిక ఉద్యమాలకు, ప్రజాసంఘాలకు తీరని లోటు అన్నారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గాడిపెల్లి మదు మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమానికి జహీరుద్దీన్ అలీఖాన్ ఎంతో కృషి చేశారని అన్నారు. ఆయన అకాల మృతి జర్నలిస్టు సమాజానికి తీరని లోటు అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ శాంతి సంఘం అధ్యక్షులు డాక్టర్ అనీష్ సిద్ధిఖీ, వరంగల్ ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, జహీరుద్దీన్ అలీఖాన్ కుమారులు ఫకృద్దీన్ అలీఖాన్, అస్గర్ అలీఖాన్ , జర్నలిస్టు నాయకులు కంకణాల సంతోష్, డాక్టర్ పొడుశెట్టి విష్ణువర్ధన్, దండు మోహన్, పల్లె రామారావు, ఖాదర్ పాషా, వహీద్ గుల్షన్, ఎంఎ నయీమ్, సయీద్, ఇస్మాయిల్ జబీ, శ్రీహరి రాజు, ఎండి ఉస్మాన్ పాషా, తాండూరి గోపి తదితరులు పాల్గొన్నారు.

## సాక్షి స్టాఫ్ ఫోటోగ్రాఫర్ వేణుగోపాల్‌కు రాష్ట్రస్థాయి ఫోటోగ్రఫీ అవార్డు



**జనగామ, ఆగస్టు 20, మనం న్యూస్ :** జనగామ జిల్లా కేంద్రానికి చెందిన సాక్షి దిన పత్రిక ఫోటోగ్రాఫర్ వేణుగోపాల్ రాష్ట్రస్థాయి ఉత్తమ ఫోటో గ్రఫీ అవార్డు అందుకున్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన పోటీలలో ఆయన ఉత్తమ ప్రతిభ కనబరచి ఈ అవార్డును సొంతం చేసుకున్నారు. ఈ మేరకు ఆదివారం హైదరాబాదు రవీంద్ర భారతి లో నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ ఆర్థిక వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, మంత్రివర్యులు కొప్పుల ఈశ్వర్, ప్రెస్ అకాడమీ చైర్మన్ అల్లం నారాయణ, దేశపతి శ్రీనివాస్ తదితరుల సమక్షంలో ఈ అవార్డు అందుకున్నారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను గద్దె దించడమే కాంగ్రెస్ లక్ష్యం





### -పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్

**పరకాల, ఆగస్టు 20, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఇనగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు స్థానిక బస్టాండ్ సెంటర్లో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ భారత దేశ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ జయంతిని నిర్వహించడం జరిగింది రాజీవ్ గాంధీ దేశం కోసం అనేక రకాల పేద బడుగు బలహీన వర్గాలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ లకు సమాన న్యాయం చేసే విధంగా సంక్షేమ పథకాలు తీసుకొచ్చి ప్రజలకు అందించినటువంటి యువ నాయకుడు రాజీవ్ గాంధీ ఆనాడు దేశంలో ఆయన ముందుచూపు చూసి టెక్నాలజీని ఐటీ రంగాన్ని ప్రవేశపెట్టి ఈనాడు యువతకు ఆదర్శంగా నిలిచినటువంటి మహనీయుడు రాజీవ్ గాంధీ. ఆయన ఆనాడు ఈ టెక్నాలజీని తీసుకురావడం వల్లనే ఈరోజు యువతి యువకులు దేశంలో సెల్ ఫోన్లు కావచ్చు కంప్యూటర్లు కావచ్చు లాప్టాప్ లు అనేక రంగాల్లో పనితీరు సులభంగా టెక్నాలజీని వాడుతూ దేశ భవిష్యత్తు కోసం యువత ముందుంటుంది, భారతదేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యార్థి నిరుద్యోగులకు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నల్లధనాన్ని వెలికి తీస్తామని పెద్ద నోట్ల రద్దుచేసి ఈరోజు పేద మధ్యతరగతి కుటుంబాలపై అనేక రంగాల్లో నరేంద్ర మోడీ ప్రధాని అంబానీలకు దోచి పెడుతున్నాడు తప్ప పేద ప్రజలకు చేసిందేమీ లేదు అదేవిధంగా దేశంలో నిత్యవసర సరుకులు పెంచి పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలు పెంచి పేదవాడికి అనేక సమస్యలను సృష్టిస్తున్నారు. దేశంలో అనేక మతకల్లోలాలు దళితులపై దాడులు మహిళలపై అత్యాచారాలు అనేక దాడులు చేస్తున్నటువంటి ఈ బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించే విధంగా ప్రజలందరూ కూడా సిద్ధంగా ఉన్నారని చెప్పేసి, తెలంగాణ రాష్ట్రంలో కూడా కేసీఆర్ ప్రభుత్వం అనేక హామీలు ఇచ్చి గద్దెనెక్కినటువంటి కెసిఆర్ ఈరోజు కుటుంబ పాలనలో రాష్ట్రం బందీ అయింది ఇచ్చిన హామీలను విద్యార్థి నిరుద్యోగులకు ఉద్యోగాలు లేక పేద మధ్యతరగతి కుటుంబాలకు డబల్ బెడ్ రూములు ఈయక నోటిఫికేషన్ పేరుతో పేపర్ లీఖులు చేసి నిరుద్యోగులను రోడ్డుపాలు చేసిన దుర్మార్గ పరిపాలన కెసిఆర్ పాలిస్తున్నారు అది తక్కువ సమయంలోనే రానున్న ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీని కేసీఆర్ను తెలంగాణ ప్రజలు పాతరేషుడు ఖాయమని, పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఇనగాల వెంకటరామిరెడ్డి గారిని ఎమ్మెల్యేగా గెలిపించే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అందరూ కూడా సిద్ధంగా ఉన్నారని తప్పకుండా పరకాల నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేస్తామని కొయ్యడ శ్రీనివాస్ అన్నారు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి రంజాన్ అలీ నడి కూడా మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ ఒంటేరు రామ్మూర్తి మల్లారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి చందుపట్ల రాజిరెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్ పోరండ్ల వేణు ఎండి ఆలీ మంద నాగరాజు ఓబీసీ పట్టణ అధ్యక్షులు ఆలేటి రాజు పట్టణ ఉపాధ్యక్షులు సుర సతీష్ సోషల్ మీడియా ఇన్చార్జ్ గడ్డం శివ లక్కం శంకర్ ఎండి షాబీర్ బొచ్చు రాకేష్ ఇనగల యువసేన అధ్యక్షులు బాసాని సుమన్ బొచ్చు చెంగల్ బొచ్చు గట్టయ్య కృష్ణ వక్కిలి రాహుల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## పాలిగ్రనేట్ షీట్స్ దుకాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ శివనగర్, ఆగస్టు 20, మనం న్యూస్ :** వరంగల్ శంభునిపేట నాగమయ్య తోరణం ఎదురుగ దుంపోజు సతీష్ నూతనంగా ఏర్పాటు చేసిన పాలిగ్రనేట్ షీట్స్ దుకాణాన్ని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్ పోశాల పద్మ స్వామి గౌడ్, ముఖ్య నాయకులు హాజరయ్యారు





## ఏబీవీపీ స్టేషన్ ఘనపూర్ నూతన నగర కార్యదర్శిగా శ్రీకాంత్

**స్టేషన్గన్పూర్, ఆగస్టు 20, మనం న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ స్టేషన్ ఘనపూర్ ముఖ్య కార్యకర్త సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో అతిథిగా జిల్లా కన్వీనర్ తోట హృతిక్ సాయి పాల్గొన్నారు ఈ యొక్క సమావేశంలో నూతన నగర కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది దానిలో భాగంగా స్టేషన్ స్టేషన్ ఘనపూర్ నగర కార్యదర్శిగా కాసాని శ్రీకాంత్ని నియమిస్తున్నట్లు జనగామ జిల్లా




కన్వీనర్ తోట హృతిక్ సాయి ప్రకటించారు. శ్రీకాంత్, గౌట్ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్నారు అని అన్నారు తదనంతరం శ్రీకాంత్ మాట్లాడుతూ నమ్మకంతో ఈ యొక్క బాధ్యత అప్పగించినందుకు తోట హృతిక్ సాయి అన్న కి ఎన్నికకు సహకరించిన మండల్ కన్వీనర్ పసునూరి సందీప్ కి నాతోటి కార్యకర్తలందరికీ కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో విద్యార్థుల సమస్యల పట్ల అనేక ఉద్యమాలు నిర్వహించి విద్యార్థుల న్యాయం చేస్తానన్నారు

# కుడా ఆధ్వర్యంలో యుని సిటీ ప్లాట్ల వేలం






**వరంగల్, ఆగష్టు 20, మనం ప్రతినిధి :** కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థ (కుడా) ఆధ్వర్యంలో ఉనికిచర్ల లో ఆదివారం 'యుని సిటీ' లే అవుట్ ప్లాట్ల వేలం జరిగింది. మొత్తం 200, 300 చదరపు గజాల 56 రెసిడెన్షియల్ ప్లాట్లకు బహిరంగ వేలం నిర్వహించారు. రెసిడెన్షియల్ ప్లాట్ల విక్రయానికి గజానికి రూ.12 నుండి 13 వేల కనీస ధర నిర్ణయించగా బిడ్డర్లు/కోనుగోలుదారులు కనిష్టంగా రూ 17,800, గరిష్టంగా రూ 23,300 ధర వరకు కూడా వేలం పాటలో ప్లాట్ల కొనుగోలు చేయడం జరిగింది.ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమైన ప్లాట్ల వేలం సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. రెండవ విడతలో చేపట్టే ప్లాట్ల వేలం తేదీని త్వరలో ప్రకటిస్తామని కుడా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కుడా ఛైర్మెన్ సుందర్ రాజ్ యాదవ్ మాట్లాడుతూ ప్రభుత్వ పరంగా ప్లాట్ల వేలం కొనసాగిందని, ప్రజల్లో ఎలాంటి అనుమానాలకు అవకాశం ఇవ్వకుండా, వేలం పాటలు అందరి సమక్షంలో పారదర్శకంగా నిర్వహించామని, అన్ని రకాల సౌకర్యాలతో ప్లాట్లను అందిస్తామని అన్నారు.

కుడా వైస్ చైర్మన్ షేక్ రిజ్వాన్ బాషా మాట్లాడుతూ గతంలో 'ఓ' సిటీ, మా సిటీ లలో కుడా తరపున వేలం పాటలు నిర్వహించి విజయవంతం కావడం జరిగిందని, దశల వారిగా అన్ని రకాల సౌకర్యాలు అట్టి వెంచర్ లో అందజేయడం జరిగిందని, ఈ ప్రాంతం లో కూడా డ్రైనేజ్ వ్యవస్థ, స్ట్రీట్ లైట్ ఏర్పాటు, చక్కని రోడ్లు తదితర ఏర్పాట్లు త్వరలోనే పూర్తి చేస్తామని తెలిపారు.

వేలంలో పాల్గొనే వారు రూ.25 వేలు దరావతు చెల్లించి వేలంలో పాటలో పాల్గొన్నారు. వేలం పాటలో పొందిన ప్లాట్లకు మూడు రోజుల్లో 25 శాతం డబ్బులు చెల్లించాలని, మిగిలిన 75 శాతం డబ్బులు 90 రోజుల్లో చెల్లించాలని కుడా అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కొనుగోలుదారుల సౌకర్యార్థం వివిధ బ్యాంకర్లు రుణాలు ఇచ్చేందుకు స్థానికంగా తాత్కాలికంగా కౌంటర్లు ఏర్పాటు చేశారు.ప్రణాళికాధికారి అజిత్ రెడ్డి, సెక్రటరీ డా మురళీధర్ రావు, ఈఈ భీంరావు పాల్గొన్నారు.





# స్వర్గీయ రాజీవ్ గాంధీకి ఘన నివాళులు అర్పించిన రాఘవరెడ్డి




**కాజీపేట, ఆగస్టు 20, మనం న్యూస్ :** భారతరత్న, మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్బిగాంధీ జయంతి సందర్భంగా వరంగల్ ఎంజీఎం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి ఆదివారం పూలమాలవేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా డీసీసీబీ మాజీ చైర్మన్ జంగా రాఘవరెడ్డి,కార్పొరేటర్ లు జక్కుల రవీందర్ యాదవ్, విజయశ్రీ రజాలి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ రాజీవ్ గాంధీ చేసిన సేవలను కొనియాడారు. రాజీవ్ గాంధీ భారతదేశాన్ని నవశకంలోకి నడిపించిన గొప్ప నాయకుడని అన్నారు.ఈ దేశ యువతకు స్ఫూర్తి ప్రధాతగా నిలిచారని కొనియాడారు. దేశ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం అనేక సంస్కరణలు చేపట్టిన మహనీయుడని కొనియాడారు. కాంగ్రెస్ పార్టీ హయాంలోని దేశం ఎంతో అభివృద్ధి చెందిందని కులాలకు మతాలకతీతంగా అభివృద్ధి సంక్షేమ ఫలాలు అందాయని అన్నారు. నేడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఈ దేశ ప్రజలను కులాలు, మతాలుగా విడగొడుతూ చిచ్చు పెడుతుందని విమర్శించారు. కాంగ్రెస్ హయాంలో ఏర్పాటు చేసిన అనేక ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తూ బడా పెట్టుబడిదారులకు అమ్మేస్తూ ఇష్టారాజ్యంగా మోడీ పాలన సాగిస్తున్నారని విమర్శించారు. అందుకే ఇటీవల కర్ణాటకలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపికి అక్కడి ప్రజలు గట్టి బుద్ధి చెప్పారని అన్నారు. అనేక త్యాగాలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిన విద్యార్థి నిరుద్యోగుల కలల్ని నిర్వీర్యం చేస్తున్న కేసీఆర్ ప్రభుత్వానికి కూడా ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు...

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మాజీ టౌన్ పార్టీ అధ్యక్షులు కట్ల శ్రీనివాస్, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేపల్లె రంగనాథ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోడిపక గణేష్, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పొరేటర్లు సందెల విజయ్, చందుపట్ల ధనరాజ్, మండల సమ్మన్న, బైరి వరలక్ష్మి లింగమూర్తి, వస్కుల శంకర్, ఇమ్మడి బాబు, రాజరపు స్వామి, నాయకులు రావుల విద్యాసాగర్, కె శ్రీనివాస్ రెడ్డి, సంపత్ పాల్గొన్నారు.

## పలు శుభకార్యాలలో పాల్గొన్న ఎమ్మెల్యే నరేందర్



**వరంగల్ టౌన్, ఆగస్టు 20, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు ఎమ్మెల్యే ఆదివారం పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఆకుతోట కన్వెన్షన్ హాల్ లో జరిగిన కానిస్టేబుల్ చంద్రశేఖర్ కుమార్తె నిశ్చితార్ధ వేడుకకు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. వరంగల్ 27వ డివిజన్ కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్తె శ్రీ నైనిక నూతన వస్త్ర పుష్పాలంకరణ వేడుకకు హాజరై చిన్నారి శ్రీ నైనిక ను ఎమ్మెల్యే దంపతులు ఆశీర్వదించారు. అనంతరం వరంగల్ శివనగర్ కు చెందిన కోడం ప్రతాప్ నూతన గృహ ప్రవేశ మహోత్సవానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.





## ఘనంగా రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు



**కాటారం, ఆగస్టు 20, మనం న్యూస్:** కాటారం మండల కేంద్రంలోని తిమోతి అనాథ బాలుర ఆశ్రమంలో రాజీవ్ గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. నిరుపేద విద్యార్థిని ,విద్యార్థులకు బ్రెడ్స్ పరీక్ష ప్యాడులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కాటారం ఎంపీపీ పంతకాని సమ్మయ్య మాట్లాడుతూ.. భారత దేశంలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగాల అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఎంతగానో కృషి చేశారని తెలిపారు. నేటి యువత రాజీవ్ గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు జాడి మహేశ్వరి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టే శ్రీహరి, కుంభం రమేష్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కుమ్మరి అశోక్ తదితరులు పాల్గొన్నారు.